RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 193 ఆదివారం, జూలై 19, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

### ధరణిపై సిట్ తో విచారణ ఎల్ నినోపై హైఅలర్ట్

# తెలంగాణ మంత్రివర్గం నిర్ణయాలు

**హైదరాబాద్, జూలై 18:** ఎల్ నినో ప్రభావం, రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై మంత్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణ చర్యలు తీసుకోవాలని తీర్మా నించారు. అలాగే.. ఈ ఆందోళనకర పరిస్థితులపై కేంద్రానికి లేఖ రాయాలని కూడా మంత్రివర్గం నిర్ణయిం చింది.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీరు, సాగునీరు, విద్యుత్ రంగాల్లో తీసుకోవలసిన చర్యలపై మంత్రివర్గంలో సుధీర్ఘంగా చర్చించారు. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రజాభవన్‌లో ఓ టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ దీన్ని పర్యవేక్షిస్తుంది. ఈ



హెల్ప్ లైన్ ప్రతి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. టోల్ ఫ్రీ నంబర్.. 18001237157.తీవ్ర వర్షాభావ పరిస్థితులపై పూర్తి వివరాలతో కేంద్ర ప్రభుత్వానికి నివేదించి నష్టాన్ని అంచనా వేయడానికి ప్రత్యేక బృందాన్ని పంపించాలని కోరాలని భావించింది. ప్రత్యామ్నాయ ప్రణాళికల అమలుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని మంత్రివర్గం కేంద్రాన్ని కోరుతూ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. రాష్ట్రంలో ఎక్కడ కూడా 30- 35 శాతానికి మించి వర్షపాతం నమోదు కాలేదని ఈ సందర్భంగా పలువురు మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఎక్కడే గానీ సాధారణ వర్షపాతం లేదని, ఈ పరిస్థితుల్లో అవసరమైన చర్యలు తీసుకోవడానికి అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆయన ఆదేశించారు.

### తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలపై ఉక్కుపాదం..

# గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్, జూలై 18:** తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.

### వర్షాల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలలో

# వరుణయాగాలు

**: మంత్రి కొండా సురేఖ**



**హైదరాబాద్, జూలై 18:** తెలంగాణ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ వర్షపాతం కూడా నమోదు కాలేదు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలు సాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి వచ్చి ంది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు సాగుకు వెనకడుగు వేస్తున్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వరుణ యాగాలుఅనేక గ్రామాలలో కప్పతల్లి పూజలు చేస్తున్నారు. వర్షాలు కురవాలని వరుణ యాగాలు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఒక కీలక ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల కోసం ప్రముఖ దేవాలయాలలో ప్రత్యేకంగా వరుణ యాగాలు, శాంతి పూజలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు.రైతులు, ప్రజల కోసం నిర్ణయంతెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఊరటనిచ్చేలా, పేర్కొన్నారు.

### ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క..

# రేవంత్‌కు కేటీఆర్ వార్నింగ్

**సరూర్‌నగర్, జూలై 18:** కాంగ్రెస్ మోసం చేసిన చోటే యువ సంగ్రామ సదస్సును ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈరోజు(శనివారం) సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అంటూ సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నెత్తురుడికిన యువత జంగ్ సైరన్ మోగిస్తోందన్నారు. యువత కదం తొక్కితే ఉద్యమాలు ఉప్పెనలయ్యాయని గుర్తు చేశారు. రేపటి తెలంగాణ నిర్మాతలు ఈ యువతే అని చెప్పుకొచ్చారు. మోసం చేసిన వారికి బుద్ధి చెప్పడానికే సమావేశం పెట్టినట్లు తెలిపారు. సరూర్‌నగర్ స్టేడియం సాక్షిగా యువతను కాంగ్రెస్ దగా చేసిందని విమర్శించారు. ఢిల్లీ నుంచి గాంధీలు వస్తే, గల్లీ నుంచి కల్తీ కాంగ్రెస్ వాళ్లు వచ్చారని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.
యూత్ డిక్లరేషన్ పేరిట యువతను నయవంచనకు గురిచేశారని



కేటీఆర్ మండిపడ్డారు. పాత కేటుగాళ్లు, కొత్త డూప్లికేట్ గాళ్లు కలిసి నకిలీ డిక్లరేషన్లు ఇచ్చారన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి నిరుద్యోగ యువత మోసపోతోందన్నారు. యువతను నమ్మించి నట్టేట ముంచింది కాంగ్రెస్ అంటూ విరుచుకుపడ్డారు. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలంటూ మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణలో నోటిఫికేషన్లు లేవని.. లూటిఫికేషన్లు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. అశోక్‌నగర్‌లో రాహుల్‌గాంధీ అబద్ధపు మాటలు చెప్పారని ఆరోపించారు. రాహుల్‌కు తెలుగు రాదని, తెలంగాణ ప్రజల బాధలు అర్థం కావన్నారు.కొలువులకు ఒభమేళా అని.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. కొలువులు అడిగితే యువతను పోలీసుల చేత కొట్టిస్తున్నారని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ అంటూ అవినీతి సొమ్ముతో ప్రకటనలిచ్చారని.. ఇప్పుడు జాబుల్లేవని.. ప్రభుత్వం నుంచి ఉలుకులేదు, పలుకులేదంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ జాబులు నింపకుండా, రాహుల్ జేబులు నింపుతున్నారని ఆరోపించారు. అన్నదమ్ముల అల్మారాలను రేవంత్ నింపుతున్నారంటూ వ్యాఖ్యానించారు. హామీలపై ప్రజలు ప్రశ్నిస్తే అవహేళనగా మాట్లాడారని.. అవమానాలు, అవహే ళనలను ప్రజలు, యువత ఎప్పటికీ మర్చిపోరన్నారు. కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగ పత్రాలిచ్చి.. వ్యక్తం చేశారు.

### డీలిమిటేషన్-మహిళా బిల్లు కోసం

# ఆ 2 బిల్లులు వెనక్కి ?



**న్యూఢిల్లీ :** గత పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ ండీలిమిటేషన్-మహిళా బిల్లును నెగ్గించు కునేం దుకు తీవ్రంగా ప్రయత్ని ంచింది. పార్లమెంట్ లో 2/3 వంతు మెజార్టీ తప్పనిసరి అని తెలిసి కూడా విపక్షాల్ని చీల్చేందుకు విఫలయత్నం చేసింది. చివరికి ఆ బిల్లులు గట్టెక్కకపోవడంతో ఆ తర్వాత మరింత దూకుడుగా విపక్షాల్ని చీల్చేపనిలో పడింది. ఇందులో చాలా వరకూ విజయం సాధించింది కూడా. దీంతో ఇప్పుడు డీలిమిటేషన్ - మహిళా బిల్లును నెగ్గించుకునేందుకు భారీ ప్లాన్ చేస్తోంది.ఇందులో భాగంగా ఈ కీలకమైన డీలిమిటేషన్- మహిళా బిల్లుకు ప్రాంతీయ పార్టీల బేషరతు మద్దతు సాధించుకునే క్రమంలో అడ్డుపడతాయని భావిస్తున్న ఇతర బిల్లుల్ని ఏదో రకంగా పక్కనబెట్టేస్తోంది. ఇప్పటికే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు సిద్ధం చేసిన రెండు బిల్లుల్ని కేంద్రం తాజాగా ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఒక వివాదాస్పద బిల్లు 'విక్సిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ పై వచ్చే సోమవారం జరగాల్సిన సంయుక్త కమిటీ సమావేశం రద్దు చేసింది. ఈ సమావేశంలో ఈ బిల్లుపై నివేదికను ఆమోదించాల్సి ఉంది. తీవ్రమైన నేరాలకు అరెస్టు అయిన మంత్రులను వరుసగా 30 రోజుల పాటు తొలగించాలని కోరుతూ ప్రవేశపెట్టిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై నివేదిక ఆమోదాన్ని పార్లమెంట్ సంయుక్త కమిటీ వాయిదా వేసిన ఒక రోజు తర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది.

# రేషన్ లబ్దిదారులకు శుభవార్త..

## క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు!

**హైదరాబాద్, జూలై 18:** తెలంగాణ రాష్ట్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి తెలంగాణ ప్రభుత్వం రంగం సిద్ధం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కుటుంబాలకు క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను సిద్ధం చేసింది. దీనికి సంబంధించిన ప్రింటింగ్ ప్రక్రియను పూర్తి చేసింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్డుల పంపిణీ కి సంబంధించిన తేదీని త్వరలో ప్రకటించనున్నారు. క్యూఆర్ కోడ్ తో ఉన్న ఈ కార్డులను ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు పంపించారు.రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు రంగం సిద్ధంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముహూర్తం ఖరారు చేసిన వెంటనే కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుంది. తెలంగాణ ప్రభుత్వం తొలిసారి డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు తరహాలో రేషన్ కార్డు రూపొందించింది.




దీనిపైన యజమాని పేరు, చిరునామా వంటి వివరాలు ఉంటాయి. ముఖ్యమంత్రి మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలు కూడా ఈ కార్డు పైన ముద్రించబడి ఉన్నాయి.చిన్న సైజు డెబిట్, క్రెడిట్ కార్డు లాగా స్మార్ట్ రేషన్ కార్డుతెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులను ఈ విధంగా చిన్న సైజు డెబిట్, క్రెడిట్ కార్డు లాగా తీసుకు రావడం ఇదే తొలిసారి. అక్క తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్ప టికే స్మార్ట్ రేషన్ కార్డులు అందించగా, తెలంగాణ రాష్ట్రం కూడా ఈ మేరకు స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడానికి రెడీ అవు తోంది.రేషన్ వారికి నేరుగా చేరేలా నిర్ణయంఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ తీసుకోవడం లబ్ధిదారులకు ఈజీ అవు తుంది. దీనిపై ఉన్న క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేయగానే రేషన్ లబ్ధి దారుల కుటుంబ వివరాలు, అప్పటివరకు తీసుకున్న రేషన్ తా లూకా వివరాలు కూడా ఉంటాయి. లబ్ధిదారులకు ఎక్కడ అన్యా యం జరగకుండా, అందిస్తుంది.

# ఏపీలో అప్పటికల్లా చెత్త లేకుండా చేస్తాం..

**అమరావతి :** అక్టోబర్ రెండో తేదీ నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గుడివాడలో జరిగిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు.. చెత్త ద్వారా సంపద సృష్టించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. స్వచ్ఛరథాల ద్వారా చెత్తను కొనుగోలు చేస్తున్నామని.. ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాల ద్వారా సంపద సృష్టికి పనిచేస్తున్నామని వివరించారు. ఈ క్రమంలోనే అక్టోబర్ రెండు నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేస్తామని ప్రకటించారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చెత్తరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అక్టోబర్ రెండో తేదీ నాటికి రాష్ట్రంలో చెత్తలేకుండా చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. చెత్త నుంచి సంపద సృష్టే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గుడివాడలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ వర్క్ మానిటరింగ్ సిస్టమ్‌ను పరిశీలించిన సీఎం.. అభివృద్ధి పనుల




పురోగతిని సమీక్షించారు. అనంతరం మెప్మా మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను తిలకించారు. వారి ప్రతిభను అభినందించారు. ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమం కింద మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించిన సీఎం.. మహిళా సాధికారతకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.
ఓ స్టాల్ వద్ద వెదురుతో తయారు చేసిన టోపీని ధరించి కళాకారుల నైపుణ్యాన్ని అభినందించారు. అనంతరం గుంటూరు, నెల్లూరు చెత్త సేకరణ కోసం ఉద్దేశించిన ఎలక్ట్రిక్ ఆటోలను వర్చువల్‌గా ప్రారంభించారు. నెల్లూరు, కొండపల్లి, బేతంచర్ల, కమలాపురం, బద్వేల్, ఏలేశ్వరం, నర్సీపట్నం, పెద్దాపురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 8 ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి చంద్రబాబు పురస్కారాలను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడిన చంద్రబాబు.. అక్టోబర్ 2 నాటికి చెత్తలేకుండా చేస్తామన్నారు. మే 23 నుంచి జూన్ 20వ తేదీ వరకూ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఆగస్టు 26 నాటికి రాష్ట్రంలో మరో1140 ఈ-ఆటోలు అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. రూ.528 కోట్ల ఖర్చుతో108 సమగ్ర ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. స్వచ్ఛరథాల ద్వారా చెత్తను కొనుగోలు చేసి నిత్యావసర వస్తువులు అందిస్తున్నామని.. ఇందుకోసం ఇప్పటి వరకూ రూ.16 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అలాగే రాబోయే రోజులలో ఎవరి ఇంటిపై వారే కరెంట్ తయారుచేసుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ట్రంప్ కు ఇరాన్ భారీ షాక్



**అమెరికా:** ఇరాన్ దివంగత సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల వేళ తిరిగి మొదలైన ఉద్రిక్తతలు ఇప్పుడు అమెరికాను మరోసారి యుద్ధ రంగంలోకి లాగుతున్నాయి. తమ సుప్రీం లీడర్ హత్యకు ప్రతీకారం తీర్చుకు ంటా మని ఇరాన్ చేసిన ప్రకటన, ఆ తర్వాత హార్ముజ్ జలసంధిలో నౌకలపై మొదలైన దాడు లు, అనంతరం సీజ్ ఫైర్ ఒప్పందం ముగిసి నట్లేనని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పరిస్థితిని మళ్లీ మొదటికి తెచ్చేశాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ ఇవాళ కీలక ప్రకటన చేసింది.అమెరికాతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ప్రకారం కాల్పుల విరమణకు సంబంధించిన అన్ని అంశాల్ని నిలిపివేస్తున్నట్లు ఇరాన్ ఇవాళ ప్రకటించింది. దీంతో అమెరికా- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ ఒప్పందం ఇకపై అమలులో లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలు ఇచ్చిన కొద్ది రోజులకే ఇరాన్ ఈ ప్రకటన చేసింది. నాటూ సదస్సు సందర్భంగా ట్రంప్.. నా దృష్టిలో ఆ ఒప్పందం ముగిసిపోయింది. ఇరాన్ తో పనిచేయడం తన కు ఇష్టం లేదని తేల్చేశారు. అంతేకాకుండా ఇరాన్ నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ వారు నీచమైనవారు, వికృత మనస్తత్వం కలిగినవారు, నడిపిస్తున్నారు.

# కల్తీ కల్లుకు ఎక్సైజ్ సిఐ కాపలా..

- మార్కెట్ యార్డులో కల్తీ కల్లు దందా..
- వ్యాపారులతో ఎక్సైజ్ శాఖ దోస్తీ..
- మామూళ్ల మత్తులో సీఐ..
- ప్రజల ప్రాణాలంటే లెక్క లేదా..
- సీఐ పని తీరుపై కౌన్సిలర్ల ఆగ్రహం





**పరిగి జులై 19 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** కల్తీ కల్లు తాగి ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే అధికారులకు పట్టదా? ప్రజల ప్రాణాలంటే మీకు అంత చులకనా?" అంటూ పరిగి పట్టణ కౌన్సిలర్లు మీదిగడ్డ శ్రీనివాస్ (15వ వార్డు), నరేష్ యాదవ్ (18వ వార్డు) ఎక్సైజ్ శాఖ అధికారులపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. పరిగి మార్కెట్ యార్డులో యథేచ్ఛగా సాగుతున్న కల్తీ కల్లు విక్రయాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు తీవ్ర హాని కలిగిస్తున్న కల్తీ కల్లు విక్రయాలను జిల్లా ఉన్నతాధి కారులు తక్షణమే జోక్యం చేసుకుని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. లాభాల కోసం వ్యాపారులు కెమికల్స్ కలుపుతూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దీనివల్ల ఎంతోమంది అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ సీఐ..**

మార్కెట్ యార్డులో బహిరంగంగా కల్తీ కల్లు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమా డుతున్నా, ఎక్సైజ్ సీఐ పట్టించు కోకపోవడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి దాగి ఉందని కౌన్సిలర్లు ఆరోపించారు. కల్తీ కల్లు విక్రయదారుల నుండి ఎక్సైజ్ సీఐ ప్రతి నెలా భారీగా ముడుపులు (మామూళ్లు) తీసుకుంటున్నారని, ఆ మామూళ్ల మత్తులోనే అక్రమ వ్యాపారానికి కొమ్ముకాస్తు న్నారని విమర్శించారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న ఈ కల్తీ భాగోతంపై అధికారులకు ఎన్నిసార్లు లిఖితపూర్వకంగా, మౌఖికంగా విన్నవించినా కనీసం కన్నెత్తి చూడకపోవడం వారి అవినీతికి అద్దం పడుతోందని వారు మండిపడ్డారు. చట్టాన్ని రక్షించాల్సిన స్థానిక ఎక్సైజ్ సీఐ, కల్తీ వ్యాపారులకు ఏజెంట్‌గా మారి ఆ వ్యాపారాన్ని మరింత ప్రోత్సహిస్తున్నారని కౌన్సిలర్లు దుయ్యబట్టారు.

**- మార్కెట్ యార్డు నుండి దుకాణాన్ని తక్షణమే తొలగించాలి..**

ప్రజా అవసరాల కోసం ఉన్న మార్కెట్ యార్డును కల్తీ కల్లుకు అడ్డాగా మార్చడం దుర్మార్గమని, అక్కడ ఉన్న కల్లు దుకాణాన్ని తక్షణమే తొలగించి, పట్టణానికి వెలుపల ఎక్కడైనా ఏర్పాటు చేసుకో వాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తూ, అవినీతికి పాల్పడుతున్న ఎక్సైజ్ సీఐపై జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వార్డు ప్రజలతో కలిసి ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని కౌన్సిలర్లు హెచ్చరించారు.

# పోలీసుల చాటున మంత్రుల పర్యటన..

- పోలీసులు లేకుండా ఎమ్మెల్యే బయటకి వెళ్ళాలేని పరిస్థితి
- పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం సిగ్గుచేటు
- ఎమ్మెల్యేపై ఘాటు వాక్యాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు



**పరిగి, జూలై 19 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** మంత్రుల పర్యటన వేళ బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్.. మంత్రుల పర్యటన ముగిసే వరకు పోలీస్ స్టేషన్‌లోనే నిర్బంధం ?వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో మంత్రుల పర్యటన సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంత్రుల రాకను నిరసిస్తూ బీఆర్ఎస్ (టీఆర్ఎస్) నాయకులు నిరసనలు తెలుపుతారనే ముందస్తు సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మంత్రుల అధికారిక కార్యక్రమాలు, పర్యటన పూర్తిగా ముగిసిన తర్వాతే అరెస్ట్ చేసిన నాయకులను పోలీసులు విడుదల చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుల ఘాటు విమర్శలు పోలీస్ స్టేషన్ నుండి విడుదలైన అనంతరం బీఆర్ఎస్ నాయకులు స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే, పర్యటనకు వచ్చిన మంత్రులపై వారు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదు. ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ధ్యేయంగా ఈ పాలన సాగుతోంది. స్థానిక ఎమ్మెల్యే తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే పోలీసులను అడ్డుపెట్టుకుని మమ్మల్ని అక్రమంగా అరెస్ట్ చేయించారు.

శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తూ, ముందస్తు అరెస్టులకు పాల్పడటం కాంగ్రెస్ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.పరిగి నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం రాజకీయ కక్షసాధింపులకే కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల నిలదీతలను తట్టుకోలేకే మంత్రులు పోలీసుల పహా రాలో పర్యటనలు చేస్తున్నారని, ప్రజల్లోకి రావడానికి భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.పోలీసుల అక్రమ అరెస్టులకు తాము భయపడేది లేదని, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎండగడుతూనే ఉంటామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు మీది గడ్డ శ్రీనివాస్, బి రవికుమార్,పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ భాస్కర్, పార్టీ నాయకులు ఆనెం ఆంజనేయులు, ఇక్బాల్, బలాల, కుమార్, నరేశ్, హరి, తదితరులు ఉన్నారు

# ఆశ్రమం ముసుగులో గంజాయి దందా..

- బాబాల గుట్టు రట్టు చేసిన పోలీసులు..
- ముగ్గురిపై కేసు నమోదు ?



**పరిగి, జూలై 19 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ఆశ్రమం ముసుగులో గంజాయి సాగు పోలీసుల దాడిలో.. బాబాల గుట్టు రట్టు 36 గంజాయి మొక్కలు స్వాధీనం, వికారాబాద్ జిల్లా యాలాల మండలం గోవిందరావుపేట గ్రామ శివారులో సంచలన ఘటన వెలుగుచూసింది. శనివారం స్థానికుల సమాచారంతో రెవెన్యూ, ఎక్సైజ్ శాఖలతో కలిసి ఉమ్మడిగా దాడులు చేసిన పోలీస్ బృందాలు, 2 నుండి 8 అడుగుల ఎత్తు పెరిగిన 36 గంజాయి మొక్కల కలకలం నిందితులు రాజస్థాన్‌కు చెందిన జై శ్రీరామ్ గిరి, సాధ్వి సంగం గిరి, గా గుర్తింపు ల్యాండ్ ఓనర్ పప్పులాల్ కుమావత్‌ను నిందితుడిగా చేర్చిన పోలీసులు. నిందితులపై ఎన్ డి పి ఎస్. యాక్ట్ కింద కేసు నమోదు, గంజాయి మొక్కలతో పాటు మొబైల్ ఫోన్ స్వాధీనం

**- దైవచింతన పేరుతో ఆశ్రమంలో గంజాయి సాగు..**

దైవ చింతనతో ఉండాల్సిన ఆశ్రమం ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా సాగు చేస్తున్న గంజాయి తోటను పోలీసులు ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు.. టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా పర్యవేక్షణలో తాండూర్ పోలీస్, ఎక్సైజ్ రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ఈ మెరుపు దాడి నిర్వహించారు. గోవిందరావుపేట సర్వే నెం. 410లోని ఆశ్రమ ప్రాంగణంలో రహస్యంగా పెంచుతున్న 2 నుండి 8 అడుగుల ఎత్తున్న 36 గంజాయి మొక్కలను సుమారు 28 కిలోల బరువు పోలీసులు వేర్లతో సహా పెకలించి స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో రాజస్థాన్‌కు చెందిన జై శ్రీరామ్ గిరి (43), సాధ్వి సంగం గిరి (45) లతో పాటు ఆ భూమి యజమాని పప్పులాల్ కుమావత్‌పై యాలాల పోలీస్ స్టేషన్‌లో ఎన్ డి పి ఎస్. యాక్ట్ కింద కఠినమైన కేసు నమోదు చేశారు.

**- గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవు.. జిల్లా ఎస్పీ**

వికారాబాద్ జిల్లాలో గంజాయి సాగు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగంపై మాది. జీరో టాలరెన్స్ పాలసీ. ఆశ్రమాల ముసుగులో వచ్చినా, మరే రూపంలో వచ్చినా చట్టం ముందు అందరూ సమానులే. గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్నేహం మెహ్రా తెలిపారు. ?యువత భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి మాదకద్రవ్యాల కట్టడికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలన్నారు. మీ ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి సాగు లేదా అమ్మకాల సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ, జిల్లా పోలీసులకు గానీ సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచుతాం. సమర్థవంతంగా పనిచేసిన అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆపరేషన్‌లో జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, తాండూర్ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర్, సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, యాలాల ఎస్ఐ విట్టల్ రెడ్డిలతో పాటు ఎక్సైజ్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరుస ఆరోపణలతో దెబ్బతింటున్న పోలీసు శాఖ ప్రతిష్ట



**- చన్‌గోముల్ ఎస్సై వ్యవహారంపై ప్రజా సంఘాల తీవ్ర ఆగ్రహం**

**పరిగి, జూలై 19 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** దళితులు, గిరిజనులు, మైనార్టీలు, పేద రైతుల పట్ల ఎస్సై పక్షపాతంగా వ్యవహరి స్తున్నారని ప్రజా సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, అంబేద్కర్ సంఘం, గిరిజన సంఘం, అవాజ్ సంఘల నేతలు ఆరోపించారు. శని వారం చన్‌గోముల్ పోలీస్ స్టేషన్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి, పై చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా పూడూరు తహసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సోమన్‌గుర్తికి చెందిన దళిత రైతు జైదుపల్లి నర్సిములు తన పట్టా భూమి ఆక్రమణపై ఫిర్యాదు చేస్తే, ఆయనపైనే ఎఫ్ఐఆర్ నెం.156/2026 నమోదు చేశారు.చన్‌గోముల్ గ్రామానికి చెందిన రాజు కేసులో నిందితులను వదిలేసి, బాధితుడిపైనే కేసు పెట్టారు. అదేవిధంగా అంగడి చిట్టంపల్లికి చెందిన గిరిజనుడు అంగోతు గణేష్ భూమి వివాదంపై స్టేషన్‌కు వెళ్తే బెదిరింపులకు గురిచేశారు. కండ్లపల్లి,కి చెందిన అయూబ్ ఖాన్ తనపై జరిగిన దాడి కేసులో ప్రధాన నిందితుల పేర్లను ఎస్సై తొలగించారని జిల్లా ఎస్పీకి లిఖితపూర్వ కంగా ఫిర్యాదు చేశారు. ఒకే అధికారిపై వేర్వేరు గ్రామాలకు చెందిన బాధితులు వరుసగా ఫిర్యాదులు చేయడం సాధారణ విషయం కాదు. ఇది పోలీసు శాఖ ప్రతిష్టను దెబ్బతీస్తోందన్నారు. బాధితులకు న్యాయం జరగకపోతే మరియు ఎస్సైపై శాఖాపరమైన చర్యలు తీసుకోకపోతే, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని నేతలు (ఎం. వెంకటయ్య, రామకృష్ణ, బుస్స చంద్రయ్య, హెచ్. సతయ్య, ఎండీ హబీబ్, నర్సిములు) హెచ్చరించారు.

# రైల్వే స్టేషన్ లో 30 కిలోల గంజాయి పట్టివేత..



**-సిసిఎస్, పోలీసుల సంయుక్త ఆపరేషన్ సక్సెస్**

**పరిగి, జూలై 19 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో పోలీసులు జరిపిన మెగా తనిఖీల్లో భారీగా ఎండు గంజాయి పట్టుబడింది. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన సిసిఎస్ స్థానిక పట్టణ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్ విజయ వంతమైంది. ఈ దాడికి సంబంధించిన వికారాబాద్ డీఎస్పీ అంజయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగానే మాకు అందిన పక్కా సమాచారం మేరకు వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో పోలీసులు మెగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సుమారు 30 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిషేధిత పదార్థాలను అక్రమంగా రవాణా చేస్తూ ప్రజల, ముఖ్యంగా యువత భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి ముఠాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరి ంచారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే కేసు నమోదు చేసి, లోతుగా దర్యాప్తు జరుపుతు న్నాం. గంజాయి రవాణాకు పాల్పడే వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు. జిల్లా లో శాంతిభద్రతల పరిరక్షణకు, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలు కూడా సహకరి ంచాలన్నారు.


# ఓటర్ల సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి..

**- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**పరిగి, జులై 19 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ఎన్నికల కమీషన్ చేపట్టిన ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాలను సమగ్ర వివరాలతో సకాలంలో బీఎల్ఓలకు అందించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండా విష్వేశ్వర్ రెడ్డి సూచించారు. పరిగి మున్సిపాలిటీలోని 18వ వార్డు పరిధిలో గల 210, 211, 212 పోలింగ్ బూత్ లలో బీజేపీ నాయకులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వికారాబాద్ జిల్లా కన్వీనర్ ప్రహ్లాద రావు,లు ఈ బూత్‌లను సందర్శించారు.నాయకులు క్షేత్రస్థాయిలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, మరియు డిజిటైజేషన్ ప్రక్రియలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత బీఎల్ఓలైన మహేందర్, విజయలక్ష్మి, లక్ష్మి, యాదమ్మలతో మాట్లాడి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రింది ముఖ్య సూచనలు చేశారు: అర్హత గల ప్రతి వ్యక్తికి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చూడటంతో పాటు, వాటిని సమగ్ర వివరాలతో నిర్దేశిత గడువులోగా తిరిగి స్వీకరించి, సకాలంలో డిజిటైజేషన్ పూర్తి చేయాలి. అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటు కూడా జాబితా నుంచి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం కోసం పార్టీకి చెందిన బిఎల్ఎలు, ప్రభుత్వ బిఎల్ఓలకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.ఆర్ నియోజకవర్గ కన్వీనర్ కేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్, బిఎల్ఎ వెంకటేష్, కుల్కచర్ల సర్పంచ్ అంజిలయ్య, మహిపాల్, మల్లేష్, వెంకటేష్ తదితరులు

# ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ఉపయోగపడే యోగాసనాలు ఇవే..



ఊపిరితిత్తులు శరీరానికి అవసరమైన ఆక్సిజన్‌ను అందించడంతోపాటు కార్బన్ డయాక్సైడ్‌ను బయటకు పంపే కీలక అవయవాలు. ఊపిరితిత్తుల సామర్థ్యం (లంగ్ కెపాసిటీ) బాగుంటే రోజువారీ పనులు, వ్యాయామం, మెట్లు ఎక్కడం, నడక, నిద్ర వంటి కార్యకలాపాల సమయంలో శ్వాస సులభంగా ఉంటుంది. అయితే కాలుష్యం, ధూమపానం, శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి, తప్పు భంగిమ (పోశ్చర్) వంటి కారణాల వల్ల కాలక్రమేణా ఊపిరితిత్తుల పనితీరు తగ్గే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో కొన్ని యోగా ఆసనాలను క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల ఛాతీ విస్తరించి, శ్వాసక్రియ మెరుగుపడటంతోపాటు ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# బహదూర్‌గూడలో హైడ్రా కంచె వేతపై రైతుల ఆగ్రహం.. 650 ఎకరాల భూసేకరణపై ఆర్డీవోతో ఘర్షణ

**రంగారెడ్డి జిల్లా :** శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్‌గూడ గ్రామంలో శనివారం ఉదయం తీవ్ర ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. దేశ ప్రతిష్టాత్మక బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం గుర్తించి సేకరించిన స్థలానికి చుట్టూ రక్షణ కంచె వేసేందుకు రెవెన్యూ యంత్రాంగం, హైడ్రా అధికారులు సంయు క్తంగా క్షేత్రస్థాయికి చేరుకున్నారు. మొత్తం 650 ఎకరాల విస్తీర్ణం గల ఈ భారీ భూభాగాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, కంచె వేసే ప్రక్రియను ప్రారంభిం చడంతో బాధితులుగా మారిన స్థానిక రైతులు ఒక్కసారిగా అధికారులను అడ్డుకున్నారు. ముందస్తు న్యాయం చేయకుండా భూములను ఎలా స్వాధీనం చేసుకుంటారని నిలదీస్తూ అధికారుల తీరుకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. 30 పోలీస్ స్టేషన్ల బందోబస్తు.. రేవంత్ రెడ్డి తీరుపై విమర్శలుఈ భారీ భూసేకరణ ఆపరేషన్‌ను ఎలాగైనా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్న ప్రభుత్వం.. రైతుల నుంచి రాబోయే ప్రతిఘటనను ముందే ఊహించి ఎవరూ ఊహించని స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేసింది. బహదూర్‌గూడ గ్రామం



చుట్టుపక్కల ఉన్న దాదాపు 30 వేర్వేరు పోలీస్ స్టేషన్ల నుంచి వందలాది మంది పోలీసులను, సాయుధ బలగాలను ఇక్కడ బందోబస్తు కోసం రప్పించారు. ఈ మేరకు ఉన్నతాధికారులు జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వులతో వందల సంఖ్యలో పోలీసులు గ్రామాన్ని ముట్టడించారు. ఈ పరిణామాలపై స్థానిక రైతులు, ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ భూదాహాన్ని తీర్చుకునేందుకే అన్యాయంగా పోలీసు యంత్రాంగాన్ని వాడుకుంటున్నారని, అన్నదాతల నోళ్లు నొక్కేందుకు ఏకంగా 30 స్టేషన్ల పోలీసులను మోహరించడం దుర్మార్గమని నిరసనకారులు మండిపడ్డారు. ఆందోళనలో స్పృహ తప్పిన రైతు నరసింహభూమిని కాపాడుకునేందుకు కంచె వేసే ప్రాంతానికి దూసుకొచ్చిన బాధితులకు, అధికారుల రక్షణగా నిలిచిన పోలీసులకు మధ్య క్షేత్రస్థాయిలో తీవ్రమైన వాగ్వాదం జరిగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు రంగంలోకి దిగిన ఆర్డీవో శ్రీధర్‌ను స్థానికులు ఘెరావ్ చేసి నిలదీశారు. తమ హక్కులను కాలరాస్తున్నారంటూ అధికారులపైకి దూసుకెళ్లిన తరుణంలో.. పోలీసులు నిరసనకారులను బలవంతంగా వెనక్కి నెట్టేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే రైతులు, పోలీసుల మధ్య తీవ్రమైన తోపులాట జరిగింది. ఈ ఘర్షణ వాతావరణలో నరసింహ అనే స్థానిక రైతు తీవ్ర అస్వస్థతకు గురై ఒక్కసారిగా అక్కడే స్పృహతప్పి పడిపోయాడు. పోలీసులు నిరసనకారులను బలవంతంగా దాంతో ఉద్రిక్తత మరింత తారాస్థాయికి చేరింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన నరసింహను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేందుకు పోలీసులు సిద్ధమవగా.. తోటి రైతులు వారికీ అడ్డంగా నిలిచారు. తమకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు ఇక్కడ అంగుళం భూమిని కూడా తాకనిచ్చేది లేదని, బలవంతపు కంచె వేతను తక్షణమే ఆపాలని స్థానికులు భీష్మించుకు కూర్చున్నారు.

# మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించిన వీవోఏలు


**నీలగిరి, జూలై 18 :** ఎన్నికల సందర్భంగా వీవోఏలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని కోరుతూ ఐకేపీ వీవోఏల సంఘం ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని పెద్ద ఎత్తున వివాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎండీ సలీం మట్లాడుతూ.. తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన రూ.18 వేల వేతన హామీ, ఇతర వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో అర్థాకలితో వివోఏలు పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీవోఏలకు సంబంధం లేని బుధవారం రివ్యూ మీటింగ్స్, ఉల్లాస్ యాప్ లో పని ఆపాలని, ఆన్‌లైన్ పని ఆపాలని కోరారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు, టాప్స్ నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు



చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిలుముల దుర్గయ్య, పి.సులోచన మాట్లాడుతూ వీవోఏల సమస్యలన్నీ పరిష్కరించకపోతే ఈ నెల 27న కలెక్టరేట్ ముట్టడి అనంతరం సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు దండంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు, జిల్లా నాయకులు పోలె సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.వెంకన్న, యూనియన్ జిల్లా నాయకులు కె.రేణుక, బి.సురేష్, కె.చంద్రకళ, రాందాస్, వై.పాపయ్య, వల్లపు రాజేశ్వరి, జిల్లపల్లి మంగ, కాసర్ల సువర్ణ, జటావత్ సరోజ, బుర్రి రేణుక, పద్మ, ఆర్ బి నాయక్, ధనలక్ష్మి, సుజాత, రాజు, సైదులు, సైదమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన'ను తక్షణమే అమలు చేయాలి

**కొత్తగూడెం గణేష్ టెంపుల్, జులై 18 :** తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోతున్న రైతులకు ఆర్థిక రక్షణ కల్పించేందుకు 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' పథకాన్ని తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు గొట్టేపుల్ల దుర్గా శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం



జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 23 రాష్ట్రాల్లో విజయవంతంగా అమలవుతున్న పంటల బీమా పథకం తెలంగాణ రాష్ట్రంలో సరిగ్గా అందకపోవడం వల్ల రైతాంగం తీవ్ర అనిశ్చితిని ఎదుర్కొంటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వానాకాలం, యాసంగి పంటలన్నింటినీ దీని పరిధిలోకి తెచ్చి, కౌలు రైతులకు సైతం న్యాయం జరిగేలా పారదర్శకమైన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి మండలంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, జాటోత్ వెంకన్న, దురిశెట్టి కుమార్, మోహనకృష్ణ, సముద్రాల గాయత్రి, రాపాక రమేష్, మిట్టపల్లి నాగుల్ చందు, వెంకటేష్ మరియు బిజెపి మహిళా నాయకురాళ్లు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఆగి ఉన్న బైకును ఢీకొన్న లారీ

**- ముగ్గురికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం**

**కుల్కచర్ల, జూలై 19 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ఆగి ఉన్న బైకును ఢీకొన్న లారీ ముగ్గురికి తీవ్ర గాయాలు అందులో ఒకరి పరిస్థితి విషమం ఈ ఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం కుల్కచర్ల మండలం సాల్వీడ్ గ్రామానికి చెందిన ఒ వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై భార్యను, మరొకరిని ఎక్కించుకుని మహబూబ్ నగర్ - పరిగి ప్రధాన రహదారి ఘనపూర్ గేట్ దగ్గర తన భార్యను మరొకరిని బండిపై నుండి దించుతుండగా అదే సమయంలో మహబూబ్ నగర్ వైపు నుండి కుల్కచర్ల వైపు అత్యంత వేగంగా వస్తున్న ఒ లారీ, ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. లారీ వేగానికి బైక్ పై ఉన్న ముగ్గురు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. ఈ ప్రమాదంలో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పరుగున వచ్చి క్షతగాత్రులను కాపాడే ప్రయత్నం



చేశారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే హైదరాబాద్‌కు తరలించినట్లు స్థానికులు పేర్కొన్నారు.

**- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నాం - ఎస్ఐ రమేష్ కుమార్**

ప్రమాదంపై సమాచారం అందుకున్న కుల్కచర్ల పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. రహదారిపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమాదంలో గాయపడ్డా బాధితుల పరిస్థితిని బట్టి వారిని ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు. ఘటనపై బాధితులు, స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామన్నారు. ప్రమాదానికి కారణమైన లారీని, డ్రైవర్‌ను అదుపులో తీసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. వాహనదారులు రహదారులపై వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలిని ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు.

# అక్రమ సొమ్మంతా బినామీ పేర్ల మీదే! వారి లెక్కలూ తేల్చనున్న ఆదాయ పన్ను శాఖ!

**హైదరాబాద్:** అవినీతి అధికారుల రూ.వందల కోట్ల విలువైన అక్రమాస్తుల చిట్టాలు ఇటీవల ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. ఏ అధికారి వద్ద చూసినా కళ్లు చెదిరేలా నగలు, నగదు, లెక్కలేనన్ని ఫ్లాట్లు, ఎకరాల కొద్దీ వ్యవసాయ భూములు, పక్క రాష్ట్రాల్లో ఆస్తులు వెలుగు చూస్తున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొందరు అక్రమార్కులు పోగేస్తున్న సంపద లెక్కకు మిక్కిలిగా ఉంటోంది. ఇలాంటి వారి అంతు చూడటానికి ఆదాయపు పన్ను శాఖ రంగంలోకి దిగింది. ప్రస్తుతం అవినీతిపరుల గుండెల్లో దడ పుట్టిస్తున్న అవినీతి నిరోధక శాఖతో కలిసి అస్త్రాలు సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా అక్రమ సొమ్మును బినామీల పేర్ల మీద పెడుతున్న అవినీతి అధికారుల అక్రమార్జనను గుర్తించి, జప్తు చేసేందుకు బినామీ లావాదేవీల నిరోధక విభాగం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. బినామీ ఆస్తుల లావాదేవీల నిరోధక చట్టం-1988తో బినామీల గుట్టు రట్టు చేయనుంది. దీనికి సంబంధించి అవినీతి నిరోధక శాఖ అధికారుల నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఆస్తులన్నీ బినామీల పేర్ల మీదే : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏ అధికారి ఇంట్లో సోదాలు చేసినా, మార్కెట్ ధరల ప్రకారం రూ.వందల కోట్ల ఆస్తులు వెలుగు చూస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల దొరికిన డీఎస్పీ భీంరెడ్డి ఆస్తుల విలువ మార్కెట్? ధరల ప్రకారం కనీసం రూ.200 కోట్లు ఉంటుందని అంచనా. కర్ణాటకలో ఒక దగ్గర 38, మరో దగ్గర 6 ఎకరాల భూమి కొనుగోలు చేసిన హోంగార్డు అతని బినామీ అని గుర్తించారు. ఇలాంటి బినామీలు 10 మంది వరకు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఈయనొక్కడే కాదు, పట్టుబడుతున్న వారిలో అత్యధికులు తమ ఆస్తులను బినామీల పేర్ల మీద బదలాయిస్తున్నారు. వారు విధుల్లో ఉన్నప్పుడు తమ పేర్ల మీద ఆస్తులు కొనుగోలు చేయాలంటే అధికారిక అనుమతులు తీసుకోవాలి. అలా చేస్తే వారి బండారం బయట పడుతుండటంతో బినామీలను పెట్టుకుంటు న్నారు. అవినీతి నిరోధక చట్టం ప్రకారం కేసు దర్యాప్తు చేసే అధికారులు బినామీల జోలికి వెళ్లరు. వారి వాంగ్మూలం నమోదు చేసి, న్యాయస్థానానికి తెలియజేస్తారు. దీంతో అక్రమార్కులకు తేలికగా తప్పించుకునే అవకాశం ఉంది. ఏడాదికి 60-70 కేసులు : బినామీ ఆస్తుల లావాదేవీల నిరోధక చట్టం ఇలాంటి బినామీలను గుర్తించి, వారి పేర్ల మీద ఉన్న ఆస్తులను కూడా జప్తు చేసే అధికారం ఆదాయపు పన్ను శాఖకు కట్టబెట్టింది. దీనికో సం ప్రత్యేకంగా బినామీ లావాదేవీల నిరోధక విభాగం ఏర్పాటు చేశారు. హైదరాబాద్ విభాగంలో ఏడాదికి 60 నుంచి 70 కేసులు నమోదవుతున్నాయి. కేసు వివరాలు తెప్పిం చుకుంటున్న అవినీతి నిరోధకశాఖ : ఉదాహరణకు కరడుగట్టిన నేరగాడు నయీం బెదిరించి రాయించుకున్న ఆస్తులను తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల పేర్ల మీద పెట్టాడు. నయీం నేరాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టినప్పుడు బినామీల గుట్టు రట్టు చేసే పని ఆదాయ పన్ను శాఖ తీసుకుంది. బినామీలుగా గుర్తించిన వారికి నోటీసులు పంపి ఆస్తులు జప్తు చేసింది. ఇప్పుడు అవినీతి నిరోధక శాఖ నమోదు చేస్తున్న ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో నిందితులపై కూడా బినామీ ఆస్తుల నిరోధక చట్టాన్ని ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది. దీనికి సంబంధించి అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసు వివరాలు తెప్పించుకుంటోంది.

# కేటీఆర్, పువ్వాడ అజయ్ చొరవతో గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీ స్థాపన

**ఖమ్మం జిల్లా:** గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీ స్థాపనకు మాజీ మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్ ఆనాడే చొరవ తీసుకున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే రూ.300 కోట్ల పెట్టుబడితో గోద్రేజ్ గ్రూప్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో శ్రీకారం చుట్టి మాజీ మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆయిల్ పామ్ సాగును విస్తరించి, రైతులకు అధిక ఆదాయం కల్పించడం, దేశంలో వంటనూనెల దిగుమతులను తగ్గించడం లక్ష్యంగా అనేక చర్యలు చేపట్టింది. రైతులు పండించిన పంటలను సమయానికి కొనుగోలు చేసి ప్రాసెస్ చేయడానికి ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించింది ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం. అందులో భాగంగా వివిధ జిల్లాల్లో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసింది. అప్పటి కృషి ఫలితంగా ఖమ్మం జిల్లాలో గోద్రేజ్ అగ్రోవెట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ఏర్పాటు అయింది. గోద్రేజ్ అగ్రోవెట్‌తో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టి రైతులకు మార్కెట్, ఉపాధి అవకాశాలు పెంచాలని




లక్ష్యంగా ఈ ప్రాజెక్టుకు అప్పటి మంత్రి కేటీఆర్, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితరులు శంకుస్థాపన చేశారు. మిషన్ మోడ్‌లో విస్తరించే లక్ష్యంతో ప్రణాళికలు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును మిషన్ మోడ్‌లో విస్తరించే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించింది. రైతులకు పరిశ్రమలతో అనుసంధానం కల్పించే విధానాన్ని అనుసరించింది ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు పెట్టుబడులను ప్రోత్సహించింది. తెలంగాణను ఆయిల్ పామ్ ఉత్పత్తిలో అగ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దడం రైతుల ఆదాయాన్ని పెంచడం వంటనూనెల పామ్ ఉత్పత్తి పెరగడం ద్వారా దిగుమతులపై ఆధారపడటం తగ్గించి ఆహార నూనెల స్వయం సమృద్ధి లక్ష్యానికి ఈ తరహా ప్రాజెక్టుల స్థాపనకు ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తోడ్పాటు అందించింది.

# కలలో రక్తం చిందినట్లు పీడకలలు.. చెరువులో దూకి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

**మేడ్చల్, జులై 18:** జిల్లా పరిధిలోని పీర్జాదిగూడలో ఓ యువతి, గుడిలోని అమ్మవారి విగ్రహం తీసుకెళ్లి చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. యువతి మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు,



హైడ్రా బృందాలు.. విగ్రహం కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా దేవుపల్లి గ్రామానికి చెందిన అరుణ (52), ఆమె కూతురు తేజస్విని (25) గత కొంతకాలంగా శంకర్ నగర్‌లోని ఓ ఇంట్లో నివాసముంటున్నారు. తేజస్విని గత ఆరు నెలల క్రితం వరకు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేసి.. రాజీనామా చేసింది. ప్రస్తుతం తన తల్లితో కలిసి ఉంటోంది. అయితే, నిన్న(శుక్రవారం) అర్ధరాత్రి వేళ తేజస్విని నగ్నంగా స్థానిక ఆలయానికి వెళ్లి, అక్కడ ఉన్న అమ్మవారి విగ్రహాన్ని, చీరను తీసుకుని పక్కనే ఉన్న పీర్జాదిగూడ చెరువులోకి దూకేసింది. ఉదయం తేజస్విని మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, హైడ్రా (, డిఆర్ఎఫ్ సిబ్బంది.. చెరువులో యువతి మృతదేహాన్ని వెలికి తీశారు. చెరువు సమీపంలోని సీసీకెమెరా ఫుటేజీలను పరిశీలించగా.. విగ్రహాన్ని తీసుకుని నగ్నంగా చెరువులో దూకినట్లు కనిపించింది. ఇప్పటికే తేజస్విని మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు.. అమ్మవారి విగ్రహం కోసం గాలిస్తున్నారు.

# బండి సంజయ్, ఈటల మధ్య కుదిరిన సయోధ్య

**హైదరాబాద్, జులై 18:** తెలంగాణలో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న బీజేపీ.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే నేతల మధ్య విభేదాలను తొలగించి.. అందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ఎంతో కాలంగా విభేదాలతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య సయోధ్య కుదిర్చారు. వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందుకు రంగంలోకి దిగిన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్.. నేడు ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో సమావేశం నిర్వహించారు. ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఈటల, బండి మధ్య రాజీ కుదిర్చారు. విభేదాలు పక్కనపెట్టి..



తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని ఇద్దరు నేతలకు అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. భేటీ అనంతరం మీడియా ముందుకు బీజేపీ నేతలు.. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందంటూ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై మోదీ ప్రత్యేక చొరవ చూపారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఆదివారం, జులై 19, 2026
తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక
4

# సరూర్ నగర్ సభకు బయల్దేరిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోలీసులు ఇంకా వెంబడిస్తున్నారని వీడియో





**హైదరాబాద్:** ఎట్టకేలకు బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు బయల్దేరారు. పోలీసులతో వాగ్వాదం అనంతరం.. హౌస్ అరెస్టు నుంచి బయటపడి సభకు బయల్దేరినట్లుగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. అయినప్పటికీ తనను నార్సింగి పోలీసులు వెంబడిస్తూనే ఉన్నారని ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. యువతకు రెండు లక్షల ఉద్యోగాలిస్తామని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ లోని సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సును తలపెట్టింది. ఈ సభకు హైకోర్టు, మల్కాజిగిరి సీపీ సుమతి అనుమతి ఉన్నప్పటికీ.. సభకు వెళ్లకుండా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఇవాళ తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించకుండా నిర్బంధంలో ఉంచడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం స్వేచ్ఛగా సంచరించే హక్కు ఉందని అన్నారు. మా ప్రాథమిక హక్కులను కాలరాసేలా అరాచక పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. ఓ వైపు సంవిధాన్ బచావో అంటూనే, మరోవైపు హక్కులను కాంగ్రెస్ పార్టీ కాలరాస్తోందని విమర్శించారు. ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఈ నిర్బంధం ఇందిరమ్మ ఎమర్జెన్సీని తలపిస్తుందని అన్నారు. మళ్లీ సిగ్గులేకుండా ప్రజాపాలన అంటున్నారని మండిపడ్డారు. ఆది నుంచి బీఆర్ఎస్ సభలకు ఆటంకాలు సృష్టిస్తూనే ఉన్నారని సీఎం, హోంమంత్రి రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరెన్ని అడ్డంకులు సృష్టించినా సభకుఅయితే పోలీసులతో వాగ్వాదం అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను నిర్బంధం నుంచి వదిలేశారు. దీంతో ఆయన సరూర్ నగర్ సభకు బయల్దేరారు. అయినప్పటికీ ఆయన్ను మళ్లీ అడ్డుకోవడానికి నార్సింగి పోలీసులు వెంటపడటంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు. పోలీసులు తనను ఎక్కడైనా అడ్డుకుంటే.. అక్కడే ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభిస్తానని స్పష్టం చేశారు.

# యువ సంగ్రామ సదస్సుకు బయల్దేరిన కేటీఆర్ మలక్‌పేటలో ఘన స్వాగతం



**హైదరాబాద్:** సరూర్‌నగర్‌లో తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బయల్దేరారు. ఈ సందర్భంగా మలక్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో నాయకులు స్వాగతం పలకగా, సెల్ఫీల కోసం అభిమానులు పోటీపడ్డారు. కేటీఆర్ రాకతో మలక్‌పేట పరిసరాలు గులాబీమయంగా మారాయి. జై తెలంగాణ, జై కేసీఆర్, జై కేటీఆర్ అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని తెలిపారు. కేటీఆర్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# యువ సంగ్రామ సదస్సుతో కాంగ్రెస్ మెడలు వంచుతాం మహమూద్ అలీ



**హైదరాబాద్:** బీఆర్ఎస్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు అడ్డుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై మాజీ హోంమంత్రి మహమూద్ అలీ మండిపడ్డారు. యువ సంగ్రామ సభకు వస్తున్న స్పందనను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందని అన్నారు. సభను అడ్డుకునేందుకు రేవంత్ సర్కార్ కుట్రలు చేస్తోందని విమర్శించారు. యువ సంగ్రామ సదస్సుతో కాంగ్రెస్ మెడలు వంచుతామని మహమూద్ అలీ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవీ ప్రసాద్ విమర్శించారు. సదస్సుకు హైకోర్టు అనుమతి ఉన్నా అడ్డుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నిరుద్యోగులను అడ్డుకుని కాంగ్రెస్ నిర్బంధ పాలన కొనసాగిస్తుందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నదని అన్నారు. సభను అడ్డుకుంటే నిరుద్యోగుల ఆక్రోశం అగ్నిపర్వతంలా ఎగిసిపడుతుందని స్పష్టం చేశారు.

# ఫాల్కన్ సీఎండీ అమర్‌దీప్ కుమార్‌ను అరెస్ట్ చేసిన ఈడీ



**హైదరాబాద్, జులై 18:** ఫాల్కన్ గ్రూప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫాల్కన్ సీఎండీ అమర్‌దీప్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు అరెస్ట్ చేశారు. ఢిల్లీలోని తీహార్ జైలు నుంచి హైదరాబాద్‌కు తీసుకొచ్చి అమర్‌దీప్ అరెస్ట్‌ను చూపించారు అధికారులు. అనంతరం ఫాల్కన్ సీఎండీని న్యాయస్థానంలో హాజరుపరచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో అధికారులు అమర్‌దీప్‌ను చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించారు. ఫాల్కన్ సంస్థ.. పెట్టుబడిదారులకు 11 శాతం నుంచి 21 శాతం వరకు అధిక లాభాలు ఇస్తామని హామీ ఇచ్చి భారీగా నిధులు సమీకరించినట్లు ఈడీ గుర్తించింది. మొత్తం రూ.4,215 కోట్ల మేర పెట్టుబడులు సేకరించినట్లు వెల్లడించింది. కొత్త పెట్టుబడిదారుల నుంచి వచ్చిన డబ్బుతో పాత పెట్టుబడిదారులకు చెల్లింపులు చేసినట్లు దర్యాప్తులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు రూ.792 కోట్లను నేర ఆదాయంగా గుర్తించినట్లు తెలిపింది. ఇప్పటికే ఈ కేసులో రంగారెడ్డి జిల్లాలోని ఆస్తులతో పాటు హాకర్ 800గా విమానం సహా రూ.20.6 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. విచారణకు సహకరించకపోవడంతో పీఎంఎల్ఏ సెక్షన్-19 కింద అమర్‌దీప్ కుమార్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఫాల్కన్ మనీలాండరింగ్ కేసులో నిధుల మళ్లింపు, ఇతర నిందితుల పాత్రపైనా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది.

### వారిని అడ్డుకోవడం కోర్టు ఆదేశాలను అవమానపరచడమే

## కాంగ్రెస్ సర్కార్‌పై ఎమ్మెల్సీ పోచంపల్లి ధ్వజం



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ సంగ్రామ సదస్సు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు ప్రజాస్వామ్య విలువలను కాలరాసే విధంగా ఉందని ఎమ్మెల్సీ, శాసనమండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. సదస్సుకు తొలుత అనుమతి నిరాకరించినప్పటికీ, గౌరవ హైకోర్టు జోక్యంతో సభ నిర్వహణకు అనుమతి లభించిందని తెలిపారు. అయినప్పటికీ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారిని సభకు హాజరుకాకుండా పోలీసులు గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. న్యాయస్థానం అనుమతి ఇచ్చిన కార్యక్రమానికి హాజరయ్యే నాయకులను అడ్డుకోవడం కోర్టు ఆదేశాల స్ఫూర్తిని అవమానపరచడమే కాకుండా, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరించే చర్య అని పోచంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. చట్టాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వమే ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా సమావేశాలు నిర్వహించడం, ప్రజల సమస్యలను ప్రస్తావించడం ప్రతి రాజకీయ పార్టీకి ఉన్న హక్కు అని అన్నారు. అలాంటి కార్యక్రమాలను పోలీసు బలంతో అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో తగదని హితవు పలికారు. యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, ఉపాధి వంటి సమస్యలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన యువ సంగ్రామ సదస్సు పట్ల ప్రభుత్వం ఇంత అసహనం ఎందుకు ప్రదర్శిస్తోంది అని పోచంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. యువత ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డంగా పెట్టుకుని ప్రతిపక్ష స్వరాన్ని అణిచివేయాలని ప్రయత్నిస్తోందని అన్నారు. ఇలాంటి నిరంకుశ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రమాదకరం. హైకోర్టు అనుమతి ఉన్నప్పటికీ నాయకులను గృహ నిర్బంధం చేసిన ఘటనపై ప్రభుత్వం వెంటనే ప్రజలకు వివరణ ఇవ్వాలని సూచించారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఖాకీల మనస్సు చలించింది




**జగిత్యాల:** ఖాకీ అంటే కఠినత్వం మాత్రమే కాదు.. కరుణ, మానవత్వం కూడా ఉంటాయిని అని జగిత్యాల పోలీసులు మరోసారి నిరూపించారు. జగిత్యాల పట్టణంలో నిత్యం పోలీసులు సోదాలు నిర్వహిస్తున్న క్రమంలో కొన్నిరోజులుగా కొత్తబస్టాండ్, పాతబస్టాండ్, రైతుబజార్, బీట్‌లోని వ్యవసాయ మార్కెట్, అంగడిబజార్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌తోపాటు పలు ఆలయాల ప్రాంగణాల్లో రాత్రిసమయంలో పోలీసులు కొంతమంది యాచకులను గుర్తించారు. చింపిరి జుట్టు, మాసినబట్టలతో ఉన్న వారిని సోదాల సమయంలో పోలీసులు వివరాలు అడుగుతుంటే ప్రతిసారి ఏదో చెబుతుండేవారు. దీంతో జగిత్యాల పట్టణ పోలీసులు వారికి మంచి జీవితాన్ని ఇవ్వాలని సంకల్పించారు. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచనలు, డీఎస్పీ పురుషోత్తంరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణ ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు జగిత్యాల పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ఉన్న 15మందిని గుర్తించి పట్టణంలోని చింతకుంటచెరువు ప్రాంగణానికి తీసుకెళ్లారు. అక్కడ కూడా ఒక్కొక్క వివరాలు సేకరించి వారి కుటుంబసభ్యులకు అప్పగించాలని విచారించారు. కానీ వారి నుంచి సరైన సమాధానాలు రాలేదు. దీంతో పోలీసులు క్షురకులను పిలిపించి పెరిగిన జుట్టు, గడ్డం తీయించి స్నానాలు చేయించారు. అలాగే వారికి కొత్త బట్టలు అందించి అల్పాహారం అందించి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. వైద్యపరీక్షల్లో 15మందిలో 13మందిని మానసికరోగులుగా, ఇద్దరు యాచకులుగా గుర్తించారు. 13మందిని మానసికరోగులను జగిత్యాలకోర్టులో హాజరుపరిచి అనంతరం ప్రత్యేకవాహనంలో హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ప్రధాన మానసికరోగుల ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ వారు తొందరగా చికిత్సకు స్పందించి కోలుకొని వారి కుటుంబ సభ్యురిలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణఎస్ఐ సుప్రియ, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# బహదూర్‌గూడలో ఉద్రిక్తత బుల్లెట్ ట్రైన్ భూసేకరణపై రైతుల నిరసన




**రంగారెడ్డి జిల్లా:** శంషాబాద్ మండలం బహదూర్‌గూడలో హైటెన్షన్ నెలకొంది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం బహదూర్‌గూడ భూముల దగ్గరకు హైడ్రా బృందాలు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ భూములను ఇవ్వడానికి రైతులు నిరాకరిస్తున్నారు. అధికారులు స్పష్టమైన హామీలు ప్రకటించిన తర్వాతే భూములను అప్పగిస్తామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరును నిరసిస్తూ రైతులు గత ఆరు రోజులుగా నిరసనలు కొనసాగిస్తున్నారు. భూముల వద్ద భారీగా అధికారులు, పోలీసు బలగాలు మోహరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# బల్కంపేట ఎల్లమ్మ కల్యాణానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి మాజీ మంత్రి తలసాని



**హైదరాబాద్ :** ఈ నెల 21న నిర్వహించనున్న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం, 22న జరగనున్న రథోత్సవం సందర్భంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు.

శనివారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఏర్పాట్లపై చర్చించారు. ఈ వేడుకలకు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని వెల్లడించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ప్రజలు సంతోషంగా జరుపుకునే వేడుకకు ఆంక్షలు పెట్టి ఇబ్బందులు పెట్టొద్దని అధికారులకు స్పష్టం చేశారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని, నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. భక్తులు తోపులాటకు గురికాకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రథోత్సవం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ పరిసరాలలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, డీసీ సుజాత, వాటర్ వర్క్స్ జీఎం సతీష్, ఎలక్ట్రికల్ డీఈకిషోర్, ఆర్ అండ్ బి డీఈ మనోహర్, లా అండ్ ఆర్డర్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కేయూని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలి




**హనుమకొండ చౌరస్తా :** స్వరాష్ట్ర సాధన కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన కాకతీయ యూనివర్సిటీ (కేయూ)ని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ పైలట్ ప్రాజెక్టు గా ఎంపిక చేయాలని కేయూ విద్యార్థి ఉద్యమకారుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కేయూ ఎస్డీఎల్సీఈ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని కేకే ఆధ్వర్యంలో ఏర్పాటైన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో తమ విలువైన సమయాన్ని, విద్యను, భవిష్యత్తును త్యాగం చేసిన విద్యార్థి ఉద్యమకారుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని కోరారు. గతంలో ప్రతిపక్ష నాయకుడిగా కాకతీయ యూనివర్సిటీని సందర్శించిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసి, కేయూ విద్యార్థి ఉద్యమకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఝార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల మాదిరిగా ఉద్యోగ నియామకాలలో విద్యార్థి ఉద్యమ కారుల కు 10 శాతం సమాంతర రిజర్వేషన్ ను తెలంగాణలో కూడా అమలు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలని కోరారు.

ఈ సమావేశంలో జాక్ కేయూ విద్యార్థి ఉద్యమకారుల నాయకులు సాదు రాజేష్, సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి, ఫిరోజ్ పాషా, చిర్రా రాజు, మంద వీరా స్వామి, దేవోజీనాయక్, శ్రీరామ్ శ్యామ్, బండి శ్రీనివాస్, గజ్జల మల్లేష్, ఎస్.అనిల్, ప్రేమ్, కొమురయ్య, ఆరూరి రంజిత్, క్రాంతి, కన్నం సునీల్, పర్లపల్లి శ్రీశైలం, నాగా రాజు పటేల్, జెట్టి రాజేందర్, కే.చిరంజీవి, ప్రసాద్ ఉన్నారు.

తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక
ఆదివారం,
జూలై 19, 2026



# సీదిరి అప్పలరాజు కుమారుడి కేసు కాశీబుగ్గ పోలీసులపై చర్యలు




**శ్రీకాకుళం:** వైసీపీ నేత, మాజీమంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు హిట్ అండ్ రన్ కేసులో కాశీబుగ్గ పోలీసులపై ఉన్నతాధి కారులు చర్యలు తీసుకున్నారు. విధుల్లో అలసత్వం, నిందితులకు సహకరించారన్న ఆరోపణలతో ఇద్దరు పోలీసులపై వేటు పడింది. కాశీబుగ్గ సీఐ రామకృష్ణను ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపించారు. ఇప్పటికే ఎస్ఐ సునీల్‌ను వీఆర్‌కు పంపిస్తూ ఉత్తర్వులు జారీ అయిన విషయం తెలిసిందే. మొదటి నుంచి కాశీబుగ్గ పోలీసుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోడ్డు ప్రమాద కేసులో సాక్ష్యులను తారుమారు చేయటంలో కాశీబుగ్గ పోలీసులపాత్రఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

# నింగిలోకి దూసుకెళ్లిన విక్రమ్-1

## చరిత్ర సృష్టించిన హైదరాబాద్ అంకుర సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్



భారతీయ స్పేస్ టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ చరిత్ర సృష్టించింది. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది.నిజానికి విక్రమ్-1 రాకెట్ ప్రయోగం 11.35 గంటలకు జరగాల్సి ఉంది. కానీ ఇంధన సమస్యలు తలెత్తడంతో తాత్కాలికంగా ప్రయోగాన్ని నిలిపివేశారు. సమస్య లను శాస్త్రవేత్తలు పరిష్కరించిన అనంతరం మధ్యాహ్నం 12.05 గంటలకు మరోసారి రాకెట్‌ను ప్రయోగించారు.

**విక్రమ్-1 అంటే ఏమిటి**

విక్రమ్-1 అనేది పూర్తిగా నాలుగు దశల ఆర్బిటల్ లాంచ్ వెహికల్. మొదటి మూడు దశలు సాలిడ్ ప్రొపల్షన్‌ను ఉపయోగిస్తాయి. నాలుగో దశ ఆర్బిటల్ ఇన్సర్షన్, ప్రిసిషన్ విన్యాసాల కోసం లిక్విడ్ ఇంజిన్‌ను ఉపయోగిస్తుంది. 350 కిలోల వరకు బరువు ఉన్న చిన్న ఉపగ్రహాలను ఎర్త్ ఆర్బిట్‌కి తీసుకెళ్లడానికి దీనిని నిర్మించారు. దీని మొదటి టెస్ట్ ఫ్లైట్ 60 డిగ్రీల వాలులో 450 కిలోమీటర్ల కక్ష్యను చేరుకోవడానికి ప్రయత్నిస్తుంది. విక్రమ్-1 భారతీయ ఎర్త్ అబ్జర్వేషన్ నానో శాటిలైట్ మేకర్ గ్రహ స్పేస్, తదితర సంస్థల నుంచి బహుళ సాంకేతిక ప్రదర్శన పేలోడ్‌లను తీసుకెళ్లనుంది.


# టీడీపీ కార్యకర్త దారుణ హత్య పరారీలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు




**నెల్లూరు జిల్లా:** కావలి మండలం తాగేటి వారి పాలెంలో టీడీపీ కార్యకర్త చాట్ల వాసు హత్య కలకలం రేపింది. ఇటీవల జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన వాసు, నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఘర్షణ సమయంలో నిందితులు వాసుపై విచక్షణారహితంగా దాడి చేసి నట్లు తెలుస్తోంది. ఈ కేసులో వైసీపీ నాయ కుడు, మాజీ సర్పంచ్ మందా మధును ప్రధా న నిందితుడిగా పోలీసులు పేర్కొన్నారు. ఆయన వైసీపీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్నట్లు సమాచారం. మధుతో పాటు మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసులో నిందితుడు రవిచంద్రను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న నిందితుల కోస౦ ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. చికిత్స పొందుతూ చాట్ల వాసు మృతి చెందడంతో ఆయన మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి (జీజీహెచ్) తర లించారు. ఈ ఘటనతో తాగేటి వారి పాలెంలో విషాద వాతావరణం నెలకొ ంది. కేసును రూరల్ సీఐ రాజేశ్వరరావు ఆధ్వ ర్యంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకుగలపూర్తి తెలియాల్సి ఉంది.

# గాజువాకలో దారుణం కుమార్తెపై తండ్రి అఘాయిత్యం

**విశాఖపట్నం :** విశాఖపట్నం నగరంలోని గాజువాక పరిధిలో ఓ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ వ్యక్తి తన కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధిత యువతి మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని నిందితుడు అత్యాచారానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం



రేపింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. మహిళలు, బాలికలపై జరిగే నేరాల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. నిందితుడిని త్వరలోనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

# గిరిపురంలో అతిసారానికి నీటి కలుషితమే కారణమని భావిస్తున్నాం డీఎంహెచ్‌ఓ

**విజయవాడ:** నగరంలోని గిరిపురంలో డయేరియా ప్రబలడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో డీఎమ్‌హెచ్‌ఓ శ్రావణ్ కుమార్ గిరిపురంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. అనంతరం డీహెమ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ.. గిరిపురంలో నీటి కలుషితం కారణంగా అతిసారం వచ్చినట్లు భావిస్తున్నామని.. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. ఈ పరిస్థితిని జిల్లా కలెక్టర్ ప్రతి నిమిషం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు మూడు షిఫ్టుల్లో 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని శ్రావణ్ తెలిపారు. ప్రతి ఇంటికీ వెళ్లి హౌస్ టు హౌస్ సర్వే నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎవరికైనా వాంతులు, విరోచనాలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య శిబిరాల్లో చికిత్స అందిస్తున్నారన్నారు. తీవ్రంగా ఉన్న బాధితుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారని వెల్లడించారు. గిరిపురంలో ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని.. మొత్తం ఆరు కేసులు నమోదయ్యాయన్నారు.ప్రభావిత ప్రాంతాల్లో పరిశుభ్రత చాలా తక్కువగా ఉందని.. వర్షం వచ్చినప్పుడు నీరు నిలవడం వల్ల ఇబ్బందులు




ఎదురవుతున్నాయని డీహెమ్‌హెచ్‌ఓ తెలిపారు. మున్సిపల్ అధికారులు రక్షిత నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. నీటిని బాగా మరిగించి, చల్లార్చిన తర్వాతే తాగాలని.. ఇలా చేయడం వల్ల 99.9% అనారోగ్య సమస్యలు రావని సూచించారు. తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూతలు పెట్టుకోవాలని ప్రజలకు సూచనలు చేశారు. ప్రస్తుతానికి మాంసాహారం మానేసి.. శాఖాహారం, సాఫ్ట్ డైట్ మాత్రమే తీసుకోవాలన్నారు. అందరికీ ఓఆంఎస్ ప్యాకెట్లు, ఇతర ముందస్తు మందుల కిట్‌లను పంపిణీ చేశామని డీఎమ్‌హెచ్‌ఓ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

# పెద్ద హీరోలు ఏపీలో షూటింగ్‌లు చేయాలి అంబికా కృష్ణ



**ఏలూరు:** ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే ప్రముఖ హీరోలు తమ సినిమాల షూటింగ్లను ఏపీలో నిర్వహించాలని సినీ నిర్మాత, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ సూచించారు. పెద్ద హీరోలు సహా ప్రతి ఒక్క సినీ హీరో తమ సినిమాకు సంబంధించి కనీసం రెండు షెడ్యూళ్లు అయినా ఇక్కడ చేయాలన్నారు. దీని ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సినీ పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది ఆధారపడి జీవిస్తున్నారని అంబికా కృష్ణ పేర్కొన్నారు.ఏపీలో షూటింగ్‌లు ఎక్కువగా జరిగితే లైట్ బాయ్స్, జూనియర్ ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులు, రవాణా, హోటల్, క్యాటరింగ్ సహా తదితర రంగాలకు ఉపాధి లభిస్తుందని అంబికా కృష్ణ వివరించారు. ఈ దిశగా నటుడు నందమూరి బాలకృష్ణ ఇప్పటికే తొలి అడుగు వేశారని ఆయన చెప్పుకొచ్చారు. మిగిలిన స్టార్ హీరోలూ ఆంధ్రప్రదేశ్‌లో షూటింగ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో సముద్ర తీరాలు, అడవులు, కొండ ప్రాంతాలు, నదీ తీరాలు వంటి సహజ వనరులకు ఎలాంటి కొరత లేదని, చిత్రీకరణకు అనువైన అనేక లొకేషన్లు ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా నంది అవార్డుల నిర్వహణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ చూపాలని అంబికా కృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సినిమాల్లో ఆంధ్ర ప్రాంత భాష, యాస క్రమంగా కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్కృతి, భాష, యాసలకు సినీ దర్శకులు, రచయితలు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో షూటింగ్‌లు పెరిగితే స్థానిక భాష, సంస్కృతికి మరింత గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.

# గిరిపురంలో అతిసారానికి నీటి కలుషితమే కారణమని భావిస్తున్నాం డీఎంహెచ్‌ఓ




**విజయవాడ, జులై 18:** నగరంలోని గిరిపురంలో డయేరియా ప్రబలడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో డీఎమ్‌హె చ్‌ఓ( శ్రావణ్ కుమార్ గిరిపురంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. అనంతరం డీహెమ్ హెచ్ ఓ మాట్లాడుతూ.. గిరిపురంలో నీటి కలుషితం కారణంగా అతిసారం వచ్చినట్లు భావిస్తున్నామని.. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. ఈ పరిస్థితిని జిల్లా కలెక్టర్ ప్రతి నిమిషం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు మూడు షిఫ్టుల్లో 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని శ్రావణ్ తెలిపారు. ప్రతి ఇంటికీ వెళ్లి హౌస్ టు హౌస్ సర్వే నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎవరికైనా వాంతులు, విరోచనాలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య శిబిరాల్లో చికిత్స అందిస్తున్నారన్నారు. తీవ్రంగా ఉన్న బాధితుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారని వెల్లడించారు. గిరిపురంలో ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని.. మొత్తం ఆరు కేసులు నమోదయ్యాయన్నారు.ప్రభావిత ప్రాంతాల్లో పరిశుభ్రత చాలా తక్కువగా ఉందని.. వర్షం వచ్చినప్పుడు నీరు నిలవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని డీహెమ్‌హెచ్‌ఓ తెలిపారు. మున్సిపల్ అధికారులు రక్షిత నీటిని సంఫరా చేస్తున్నారన్నారు. నీటిని బాగా మరిగించి, చల్లార్చిన తర్వాతే తాగాలని.. ఇలా చేయడం వల్ల 99.9% అనారోగ్య సమస్యలు రావని సూచించారు. తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూతలు పెట్టుకోవాలని ప్రజలకు సూచనలు చేశారు. ప్రస్తుతానికి మాంసాహారం మానేసి.. శాఖాహారం, సాఫ్ట్ డైట్ మాత్రమే తీసుకోవాలన్నారు. అందరికీ ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, ఇతర ముందస్తు మందుల కిట్‌లను పంపిణీ చేశామని డీఎమ్‌హెచ్‌ఓ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

# గుంటూరు ఘటనపై హోం మంత్రి అనిత సీరియస్



**అమరావతి :** గుంటూరులో ఓ మహిళపై దాడికి పాల్పడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. ఈ విషయంపై గుంటూరు జిల్లా ఎస్పీతో అనిత మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనకు కారణమైన బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసు విచారణలో నిర్లక్ష్యం వహించిన పోలీసులపైనా చర్యలకు హోం మంత్రి ఆదేశించారు. ఈ ఘటన జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడంలో సీఐ ఎందుకు నిర్లక్ష్యం చేశారని హోం మంత్రి ప్రశ్నించారు.ఆడబిడ్డల జోలికొస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని హోం మంత్రి హెచ్చరించారు. నేరస్థులను నేరస్థులుగానే చూడాలి..

తప్పు పార్టీల పరంగా చూడరాదని తేల్చి చెప్పారు. ఆయా పార్టీల ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉండాలని హోం మంత్రి అనిత ఆదేశించారు.

# తీవ్ర విషాదం చేపల వేటకు వెళ్లి ఐదుగురి మృతి




**పోలవరం జిల్లా:** ఎటపాక మండలం గొల్ల గూడెం వద్ద తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గోదావరిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతి చెందిన వారిని ఊకె సుశీల(37), ఊకె లక్ష్మి(37), తుర్రం భారతి(40), భాసుబోయిన బాలరాజు (38), ఊకె రమేశ్ (38)గా పోలీసులు గుర్తించారు. వారంతా గొమ్ము కొత్తగూడెం గ్రామ వాసులుగా వెల్లడించారు. బాధితులంతా చేపలు పట్టేందుకు గోదావరి నదిలోకి వెళ్లారు. అయితే, ప్రమాదవశాత్తూ వారంతా గల్లంతయ్యారు.ప్రమాదాన్ని గమని ంచిన స్థానికులు వెంటనే పోలీసులకు సమా చారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. స్థానికుల సహాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి వారిని విగత జీవులుగా బయటకు తీశారు. ఈ ఘటనతో గొమ్ము కొత్తగూడెంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటు ంబాల సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# హరిత కొండపల్లి నిర్మాణమే లక్ష్యం ఎమ్మెల్యే వసంత



**ఎన్టీఆర్ జిల్లా, జులై 18 :** తడి, పొడి చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో కొండపల్లి మున్సిపాలిటీలోని అత్యాధునిక చెత్త వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రాసెస్ చేయనుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో మైల వరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొని ప్రసంగించారు.మెస్సి, రొనాల్డోలపై ప్రశంసలు.. ఇంగ్లండ్‌పై విమర్శలు చేసిన ట్పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు కీలక అడుగు పడిందని ఎమ్మెల్యే వసంత వెల్లడించారు. చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని తెలిపారు. పట్టణంలో దుర్వాసనలు, వ్యాధులు, భూ-వాయు కాలుష్యాన్ని ఈ ప్లాంట్ తగ్గించనుందని చెప్పుకొచ్చారు. కాలుష్య రహిత, పరిశుభ్రమైన, హరిత కొండపల్లి నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని తెలిపారు. చెత్తను విలువైన వనరుగా ఆధునిక వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ మార్చనుందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.

# అలిపిరి నడక మార్గంలో భక్తుల భద్రతకు మరింత పటిష్ఠ చర్యలు టీటీడీ

**తిరుమల :** అలిపిరి నడక మార్గం లో భక్తుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధికారులకు సూచించారు. వన్య ప్రాణుల సంచారాన్ని సమర్థవంతంగా నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. శనివారం తిరుమల పద్మావతి విశ్రాంతి భవనంలోని సుధర్మ సమావేశ మందిరంలో టీటీడీ, అటవీ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా చోటుచేసుకున్న వన్యప్రాణుల ఘటనలు, వాటి ధోరణులపై సమగ్ర డేటా



విశ్లేషణ చేపట్టి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత ప్రణాళిక రూపొందించాలని సూచించారు. తిరుమల పరిసర ప్రాంతాల్లో వన్యప్రాణుల సంచార మార్గాలు, వాటి కదలికల తీరును శాస్త్రీయంగా అధ్యయనం చేసి, భక్తులకు ప్రమాదం కలిగించే ప్రాంతాలను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## మాజీ ప్రధాని దేవెగౌడకు

# సతీవియోగం

**బెంగళూరు :** మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ సతీమణి చెన్నమ్మ దేవెగౌడ కన్నుమూశారు. గుండె కొట్టుకోవడం ఆగిపోవడంతో ఆమె బెంగళూరులోని ఆస్పత్రిలో శనివారం మరణించారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన ఆమె 80 ఏళ్ల వయసులో ఈ లోకాన్ని విడిచి వెళ్లారు. దాంతో, దేవెగౌడ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడకు సతీవియోగం జరిగింది. ఆయన భార్య చెన్నమ్మ దేవెగౌడ కన్నుమూశారు. అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమెను జూలై 15, బుధవారం ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులోని మణిపాల్ ఆస్పత్రిలో చేర్పించారు. 'శనివారం చెన్నమ్మ గుండె కొట్టుకోవడం ఆగిపోయింది. వైద్యులు ఆమెను బతికించేందుకు ఎంతగానో ప్రయత్నించినా లాభం లేకపోయింది. సాయంత్రం 4 గంటల సమయంలో ఆమె ప్రాణాలు కోల్పోయారు' అని మణిపాల్ ఆస్పత్రి ఓ ప్రకటనలో తెలిపింది.





### ఒక్క వివాహం చేసుకున్నవాళ్లు మాత్రమే ఈ రాష్ట్రంలో ఉంటారు

## మధ్యప్రదేశ్ సీఎం సంచలన వ్యాఖ్యలు

**మధ్యప్రదేశ్:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నివసించాలంటే కేవలం ఒక్క వివాహం మాత్రమే చేసుకుని ఉండాలన్నారు. ఈ మేరకు త్వరలో యూనిఫామ్ సివిల్ కోడ్ ను అమలులోకి తెచ్చే యత్నం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని పౌరులందరికీ ఒకే రకమైన చట్టం ఉండేలా చేయడమే దీని ఉద్దేశమని అన్నారు. రాబోయే అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం యూనిఫామ్ సివిల్ కోడ్‌ను ప్రవేశపెడుతుందని, అప్పుడు ఒకే వివాహం చేసుకున్న వారికి మాత్రమే రాష్ట్రంలో నివసించే చట్టపరమైన హక్కు ఉంటుందని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నొక్కి చెప్పారు. కట్నీ జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే అధిపతి, ఒకే జెండా ఉండాల్సినప్పుడు, హిందువులకు, ముస్లింలకు వేర్వేరు చట్టాలు ఎందుకు ఉండాలి.. అందరికీ ఒకే చట్టం ఉండాలి. రామ్‌కు ఒకే వివాహం చేసుకునే అవకాశం ఉన్నప్పుడు, రహీమ్‌కు రెండు, మూడు లేదా నాలుగు వివాహాలు ఎందుకు ఉండాలి. మన ముస్లిం సోదరీమణులు కూడా మన సోదరీమణులే.



ప్రతిపాదిత ఉమ్మడి పౌర స్మృతి ప్రకారం, ఒకే వివాహం చేసుకున్న వ్యక్తికి మాత్రమే మధ్యప్రదేశ్‌లో నివసించే చట్టపరమైన హక్కు ఉంటుంది" అని తేల్చి చెప్పారు. రాబోయే అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లును ప్రవేశపెడుతుందని ఆ ప్రాతిపాదిత చట్టం ఏకరీతి న్యాయవ్యవస్థను అందిస్తుందని, తక్షణ ట్రిపుల్ తలాక్ యుగం ముగిసిందని సీఎం పేర్కొన్నారు. కాగా దేశంలో యూసీసీని చట్టబద్ధం చేసి, విజయవంతంగా అమలు చేసిన మొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది. 2024 లోనే అసెంబ్లీలో బిల్లు పాస్ అవ్వగా.. 2025 జనవరి 27 నుండి ఈ చట్టం అధికారికంగా అమలులోకి వచ్చింది. వివాహాలు, విడాకులు, ఆస్తి హక్కులు, సహజీవనం వంటి అంశాలపై ఇక్కడ అందరికీ ఒకే చట్టం వర్తిస్తుంది.

### కార్పొరేటర్ రమేష్ మాహాత్రే బెయిల్

### రద్దుచేసిన బాంబే హైకోర్టు మళ్లీ జైలుకు



**బాంబే :** వైద్యులు, ఇతర సిబ్బందిపై శివసేన (ఏకనాథ్ షిండే వర్గం) కార్పొరేటర్ రమేష్ మహాత్రే జరిపిన దాడిని బాంబే హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఆయన బెయిల్‌ను రద్దు చేసింది. అదే సమయంలో ఆదివారం సాయంత్రం ఐదు గంటలలోపు పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. జూలై 6న డోంబివిలిలోని మున్సిపల్ శాస్త్రినగర్ ఆసుపత్రిలో ముగ్గురు వైద్యులు, నర్సులపై కార్పొరేటర్ రమేష్ మహాత్రే, అతని అనుచరులు తీవ్రంగా దాడిచేశారు ఈ కేసులో అరెస్టయిన రమేష్ మహాత్రేకు జూలై 14న కల్యాణ్‌లోని స్థానిక మేజిస్ట్రేట్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనిని సుమోటోగా స్వీకరించిన హైకోర్టు వారి బెయిల్ రద్దు చేస్తూ తీర్పునిచ్చింది. రమేష్ మహాత్రేపై గతంలో హత్య, హత్యాయత్నం వంటి సుమారు 18 నేరారోపణ కేసులు ఉన్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా హైకోర్టు ప్రస్తావించింది. వాటిలో 17 కేసులలో అతను నిర్దోషిగా విడుదలైనప్పటికీ, బెయిల్ ఇచ్చేటప్పుడు అతని నేర చరిత్ర తీవ్రతను మేజిస్ట్రేట్ కోర్టు సరిగ్గా పరిగణనలోకి తీసుకోలేదని ఆక్షేపించింది. ఈ క్రమంలోనే వారి బెయిల్‌ను రద్దు చేసి తిరిగి పోలీసులకు లొంగిపోవాలంటూ ఆదేశించింది. ప్రభుత్వ, మున్సిపల్ ఆసుపత్రుల వైద్యులపై ఇలాంటి దాడులు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని హైకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది.

### ఈ గీతాంజలి సోనమ్ వాంగ్‌చుక్

# ఉద్యమ సహచరిణి



సోనమ్ వాంగ్‌చుక్.. ఈ పేరు ఇప్పుడు భారతదేశమంతటా ప్రతిధ్వనిస్తోంది. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కోసం పోరాటంతో లోకమంతటికి తెలిసిన ఆయన .. ఈసారి కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా డిమాండ్‌తో అమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. సమస్య ఉన్నచోటల్లా వాలిపోయే సోనమ్ నిరుడు జాతీయ భద్రతా చట్టం కింద జైలుకు కూడా వెళ్లారు. ఆ సమయంలో బాధ పడుతూ ఇంటిపట్టునే ఉండిపోలేదు అంగ్మో గీతాంజలి సుప్రీంకోర్టుక వెళ్లి.. రాష్ట్రపతి జోక్యం కోరి మరీ తన భర్తను జైలు నుంచి విడింపించారు. రేపటితరం కోసం నిస్వార్థంగా పోరాడుతున్న ఆయనకు జీవిత భాగస్వామిగానే కాదు ఉద్యమ సహచరిణిగానూ తోడ్పాటునందిస్తున్నారామె. ఏడాదిక్రితం ఓ ఇంటర్వ్యూలో తమ ప్రేమ, పెళ్లి, పోరాటాల జీవితం గురించి గీతాంజలి పలు విషయాలు వెల్లడించారు. పెళ్లితో కొత్త జీవితం మొదలవుతుందంటారు. కానీ, సోనమ్ వాంగ్‌చుక్‌ను మనువాడిన అంగ్మో గీతాంజలి మాత్రం సమస్యలే స్వాగతం పలికాయి. అలాఅనీ తనేమీ బాధపడడం లేదు. సమస్యలను ప్రశ్నించే.. పరిష్కారానికి ఉద్యమించే స్వభావం కలిగిన సోనమ్ బాటలోనే నేను నడుస్తానంటోంది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జైలుకు వెళ్లిన అరవింద్ కేజ్రీవాల్‌కు దన్నుగా నిలిచిన సునీతా కేజ్రివాల మాదిరిగా.. ఇప్పుడు సోనమ్ ఉద్యమ సహచరిణిగా గీతాంజలి పేరు తెచ్చుకున్నారు. ఒడిశాలోని బలాసోర్‌లో పంజాబీ కుంటుంబంలో జన్మించిన అంగ్మో గీతాంజలి.. ఫక్రీ మోహన్ యూనివర్సిటీలో బ్యాజిలర్స్ ఫిజిక్స్ చదివారు. అనంతరం భువనేశ్వర్‌లోని గ్జావియర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ పూర్తి చేసిన ఆమె.. కార్పొరేట్ సంస్థల్లో, ఎక్కువగా డెన్మార్క్‌లో సేవలందించారు.

భారత్‌కు తిరిగొచ్చాక.. ఆంత్రోప్రెన్యూర్ అవతారమెత్తిన గీతాంజలి సొంత వ్యాపారం మొదలెట్టారు. పుషన్ అండ్ షాంపై పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌ను.. ఆపై హెలియోస్ బుక్స్‌ను స్థాపించారు. 2017లో భర్తతో కలిసి హిమాలయన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్స్‌ఓ ఇంటర్వ్యూలో ఆమె వాంగ్‌చుక్‌తో పెళ్లి, జీవితం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

### రైల్వేలో 119 సెక్షన్ కంట్రోలర్ ఉద్యోగాలు

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్‌సెక్షన్ కంట్రోలర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో ఖాళీగా ఉన్న 119 పోస్టులను భర్తీ చేయనున్నది. రైల్వేలో వేగవంతమైన నిర్ణయాలు, సమయపాలనతో రైళ్ల రాకపోకల నిర్వహణలో అత్యంత కీలకమైన కొలువు ఈ సెక్షన్ కంట్రోలర్. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి చివరితేదీ ఆగస్టు 14.

**అర్హతలు**

గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. అదేవిధంగా కంటిచూపులో భాగంగా దూరం చూపు అద్దాలు లేకుండా 6/9, 6/9, దగ్గరి చూపు అద్దాలు లేకుండా 0.6, 0.6 ఉండాలి. కలర్ విజన్, బైనాక్యులర్ విజన్, నైట్ విజన్, మయోపిక్ విజన్ పరీక్షల్లో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలి. లాసిక్ సర్జరీ లేదా ఇతర కంటి సర్జరీలు చేయించుకున్నవారు ఈ పోస్టుకు అర్హులు కారు. వయస్సు జూలై 1 నాటికి 20 నుంచి 33 ఏండ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక**

నాలుగు దశల్లో ఎంపిక ఉంటుంది. మొదటి దశ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (జదీ). ఇది 100 మార్కులకు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటుంది. 120 నిమిషాల్లో పరీక్ష రాయాలి. ప్రతి తప్పు సమాధానానికి నెగెటివ్ మార్కింగ్‌లో 1/3వ వంతు మార్కులు తగ్గిస్తారు. రెడో దశ కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (జదీూ). సీబీటీ మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు 1:8 నిష్పత్తి చొప్పున అభ్యర్థులను ఎంపిక చేస్తారు. దీనిలో క్వాలిఫై కావడానికి ప్రతి టెస్ట్ బ్యాటరీలో కనీసం 42 మార్కుల ం-స్కోర్ సాధించాలి. నెగెటివ్ మార్కింగ్ లేదు. మూడోది డాక్యుమెంట్ వెరిఫికేషన్. తుది జాబితాను సీబీటీ స్కోరుకు 70 శాతం వెయిటేజీ, సీబీఏటీ స్కోరుకు 30 శాతం వెయిటేజీ ఇచ్చి 1:1 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేస్తారు. నాలుగోది మెడికల్ ఎగ్జామ్.

రైల్వే అడ్మినిస్ట్రేషన్ నిర్వహించే వైద్య పరీక్షల్లో అర్హత సాధించాలి.

# సోనమ్ వాంగ్‌చుక్ చికిత్సకు

# నిరాకరిస్తున్నారు వైద్యులు

సామాజిక ఉద్యమకారుడు, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ చికిత్స తీసుకోవడానికి నిరాకరిస్తున్నారని వైద్యులు తెలిపారు. ఇరవై రోజులుగా నిరాహార దీక్ష చేయడంవల్ల ఆయన చాలా బలహీనంగా తయారయ్యారని వెల్లడించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్‌చుక్‌ను ఢిల్లీ పోలీసులు ఈరోజు ఉదయం సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి కి తరలించారు. ఆసుపత్రికి ఉదయం 7.40 గంటలకు వాంగ్‌చుక్‌ను తీసుకొచ్చారని బులెటిన్‌లో తెలిపింది. ఇరవై రోజులుగా ఘనాహారం తీసుకోకపోవడం వల్ల ఆయన తీవ్ర నీరసంతో ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. ఆసుపత్రిలో చేర్చిన సమయంలో ఆయనకు స్పృహ ఉందని, పల్స్, రక్తపోటు, ఆక్సిజన్ స్థాయులు నిలకడగా ఉన్నాయని పేర్కొన్నారు. అయితే శరీరంలో నీటి శాతం తగ్గిన లక్షణాలు (డీహైడ్రేషన్) కనిపించాయని చెప్పారు. వైద్యులు ఇంట్రావీనస్ ఫ్లూయిడ్స్ (ఐవీ ద్రవాలు), ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్‌తోపాటు అవసరమైన మందులు తీసుకోవాలని సూచించారు. కానీ వాటన్నింటినీ వాంగ్‌చుక్ తిరస్కరించినట్టు ఆసుపత్రి తెలిపింది. ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ చికిత్స తీసుకోవాలని వైద్యులు కౌన్సెలింగ్ చేస్తున్నట్టు వెల్లడించింది. ఆసుపత్రిలో చేర్చిన కొద్దిసేపటికే వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జే ఆంగ్మో స్పందించారు. తన అనుమతి లేకుండా ఎలాంటి చికిత్స చేయొద్దని అన్నారు. వైద్య చికిత్స విషయంలో పారదర్శకత లేదని ఆరోపిస్తూ ఆయనను డిశ్చార్జ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రిలోనూ ఆయన దీక్ష తెలిపారు.



## నేషనల్ ఇన్సూరెన్స్‌లో 500 ఖాళీలు




నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీలో 500 అసిస్టెంట్ (క్లాస్-3 కేడర్) పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో జూలై 18 నుంచి ప్రారంభం కాగా, ఆగస్టు 7 వరకు తీసుకుంటారు.

**అర్హతలు** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణత. వయస్సు జూలై 1 నాటికి 21 నుంచా 30 ఏండ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు, దివ్యాంగులకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంది. దరఖాస్తు చేసే రాష్ట్రానికి సంబంధించిన ప్రాంతీయ భాష చదవడం, రాయడం, మాట్లాడటం వచ్చి ఉండాలి.

**జీతం, ఎంపిక**

నెలకు రూ. 36,290. ఆన్‌లైన్‌లో ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్స్, రీజినల్ లాంగ్వేజ్ టెస్ట్.

డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

### 'ఇరాన్‌ది ఎప్పటిలాగే అసత్య ప్రచారం

## చమురు ట్యాంకర్ల పేలుడుపై అమెరికా



**ఇరాన్ :** హర్మూజ్ జలసంధి శీటలో సీమైన్‌లను ఢీకొట్టి రెండు చమురు ట్యాంకర్లు పేలినట్లు ఇరాన్ చేసిన ప్రకటనను అమెరికా ఖండించింది. ఎప్పటిలాగే ఐఆర్‌జీసీ అసత్య ప్రచారం చేస్తోందని యూఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. కాగా హర్మూజ్‌లో రాకపోకలను అమెరికా, ఇరాన్ దేశాలు నియంత్రిస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన నౌకలపై ఈ రెండు దేశాల సైన్యాలు దాడులు చేస్తున్నాయి. ఈ క్రమంలో అమెరికా నిఘా సమాచారంపై ఆధారపడి వెళ్లిన రెండు నౌకలు సీమైన్స్‌ను ఢీకొట్టి పేలిపోయాయని ఐఆర్‌జీసీ వెల్లడించింది. తమ దేశంలోని యూఎస్ బేస్‌లు లక్ష్యంగా ఇరాన్ దాడులు చేస్తుండటంతో కువైట్ విమాన కార్యకలాపాలను నిలిపివేసింది.

అమెరికా సైనిక బలగాలకు ఆశ్రయం ఇస్తున్న దేశాలపై తమ దాడులు కొనసాగుతూనే ఉంటాయని మరోవైపు ఇరాన్ మీడియా వెల్లడించింది. ఆ దేశాలు తమ పౌరుల్ని రక్షించుకునే ప్రయత్నాలు చేసుకోవాలని సూచించింది.

### సీ మైన్స్‌ను ఢీకొట్టి పేలిన రెండు చమురు

## ట్యాంకర్‌లు ప్రకటించిన ఐఆర్‌జీసీ

**పశ్చిమాసియా:** ఉద్రిక్తతలు అంతకంతకే పెరుగుతున్నాయి. ఇంధన రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి శీటలో అంత రాయాలు కొనసాగుతూనే ఉన్నాయి. తమ హెచ్చరికలు పట్టించుకోని నౌకలపై ఇప్పటికే అమెరికా-ఇరాన్ పోటీపడి దాడులు చేస్తున్నాయి. మరోవైపు యుద్ధం ప్రారంభంలో ఇరాన్ అమర్చిన మందుపాతరలు (గాము మరో ముప్పుగా పరిణమించాయి. ఈ తెల్లవారుజామున రెండు చమురు ట్యాంకర్లు సముద్రంలో ఇరాన్ అమర్చిన సీ మైన్స్‌ను ఢీకొట్టి పేలిపోయాయి. ఈ విషయాన్ని ఐఆర్‌జీసీ వెల్లడించింది. 'కొద్దిసేపటి క్రితం హర్మూజ్‌లో ముందుపాతరలు ఉన్న ప్రాంతం మీదుగా వెళ్లిన రెండు చమురు ట్యాంకర్లు పేలిపోయాయి' అని ఐఆర్‌జీసీ ప్రకటించింది. అదేవిధంగా ఈ జలమార్గం మీదుగా వెళ్లేందుకు ప్రయత్నించిన మరో నాలుగు నౌకలను కూడా తాము అడ్డుకున్నామని తెలిపింది. మరోవైపు ఏడోరోజు కూడా ఇరాన్‌పై దాడులు కొనసాగాయి. దాంతో దక్షిణ ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. మరో రెండు, మూడు రోజులు ఇలాగే దాడులు కొనసాగితే తాము పూర్తిస్థాయి ఘర్షణకు దిగుతామని ఇరాన్ హెచ్చరించింది. 'మేము దీటుగా స్పందిస్తాం. ఏ సరిహద్దు కూడా సురక్షితంగా ఉండదు' అని పేర్కొన్నది.



### 81 అడుగుల రాముడి విగ్రహ నిర్మాణం

## హిందూ వ్యక్తి అరెస్టుతో ఢాకాలో మైనార్టీల నిరసన




**ఢాకా:** బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఇవాళ హిందూ మైనార్టీలు భారీ నిరసనప్రదర్శన చేపట్టారు. హరిదాస్ చంద్ర తరణి దాస్‌ను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఢాకాలోని నేషనల్ ప్రెస్ క్లబ్ వద్ద ఇవాళ ఈ ఆందోళన జరిగింది. గైబందా జిల్లాలో 81 అడుగుల రాముడి విగ్రహాన్ని నిర్మించేందుకు హరిదాస్ చంద్ర పూనుకున్నారు. అయితే ఆయనపై బంగ్లా సర్కారు మనీ ల్యాండరింగ్ అభియోగాలు నమోదు చేసి అరెస్టు చేసింది. రాముడి విగ్రహ నిర్మాణాన్ని ఆపేందుకే బంగ్లాదేశ్ సర్కారు హరిదాస్‌ను అరెస్టు చేసినట్లు హిందూ-బౌద్ధ-క్రైస్తవ ఐక్యతా సంఘం ఆరోపించింది. మైనార్టీలను టార్గెట్ చేసి వేధిస్తున్నారని, దాస్‌ను తక్షణమే రిలీజ్ చేయాలని మైనార్టీలు డిమాండ్ చేశారు.

పలాస్‌బారిలో రామచంద్రుడి విగ్రహన్ని దాస్ నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కానీ అక్రమ రీతిలో తరణిదాస్‌ను అరెస్టు చేసినట్లు మనీంద్ర కుమార్ నాథ్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో గత రెండేళ్ల నుంచి మూడు వేల దాడి ఘటనలు జరిగాయని, దీంట్లో 66 మంది మర్డర్ అయ్యారని, అనేక ఆలయాలను ధ్వంసం చేశారని తెలిపారు. సుమారు 10 కోట్ల మేరకు అక్రమలావాదేవీలు నిర్వహించినట్లు హరిదాస్‌పై కేసు ఉన్నది. 2010లో ఆయన ఇండియాకు వెళ్లారని, 2019లో ముస్లింగా ఉన్నాయి.